క్లుప్తంగా

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు విరాళాలు



విరాళం అందజేస్తున్న దాతలు

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో బొడ్రాయి, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన నిమిత్తం గ్రామానికి చెందిన బీసు సోమయ్య రూ.20,116, పులుగుజ్జ నాగయ్య రూ.15,116లను ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల నర్సయ్య, కోడి అవిలయ్య, మద్దెల చంద్రయ్య, బొమ్మెర వెంకటమల్లు, శిలివేరి మహంకాళి, సోమయ్య, కాశీం, బొమ్మెర వెంకన్న, బీసు రామ్మూర్తి, మద్దెల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న దాత అభిషేక్‌రెడ్డి

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న ముత్యాలమ్మ ఆలయం కోసం కోడూరు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి ఆదివారం రూ.80వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము బుచ్చిరాములు, ఎన్.సురేష్, సూరారపు వెంకటాద్రి, ఎస్.సైదులు, ఎస్.సతీష్, పెండెల సురేష్, ఎస్.కిరణ్, మధు, వెంకన్న పాల్గొన్నారు.

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది

మోతె : కాంగ్రెస్ ప్రభుత్వం పాలేరు రిజర్వాయర్ నుంచి మండలానికి సాగునీరు అందించి రైతులను ఆదుకుంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాంపురంతండాలో ఎండిన వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. మండలానికి పాలేరు రిజర్వాయర్ నుంచి సాగునీరు అందించేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో లిఫ్టు ఏర్పాటు చేసేందుకు సర్వే చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ కోఆర్డినేటర్ మదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, రాములునాయక్ పాల్గొన్నారు.

జాతర హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన శ్రీ సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ నాతాల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బండి ధనమ్మరామకృష్ణారెడ్డిలు మాట్లాడారు. హుండీ ఆదాయం రూ.3లక్షల 48వేలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్‌రెడ్డి, మామిడి వెంకన్న, బెల్లంకొండ శ్రీరాములు, రవీందర్‌రెడ్డి, పాపయ్య, రామచంద్రు, బేగం జాన్‌షా, జానయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రవేశ పరీక్ష

తుంగతుర్తి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్యామలత మాట్లాడారు. 2024–25 ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్ష కోసం 302 మంది విద్యార్థులు కావాల్సి ఉండగా 287 మంది హాజరైనట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మద్దిరాలలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మద్దిరాల : మండల కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. సీసీ రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోతకాలపు పండుగ

నడిగూడెం : మండల కేంద్రంలోని సీఎస్‌ఐ చర్చిలో ఆదివారం కోతకాలపు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో కోదాడ సీఎస్‌ఐ సంస్థ గ్రూపు చైర్మన్ శానమ్‌రాజు పాల్గొని బైబిల్ సందేశాన్ని బోధించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ముమ్మరంగా ‘ఉపాధి’ పనులు

- తగ్గుతున్న వ్యవసాయ పనులు
- ఉపాధి పనులపై కూలీల ఆసక్తి
- కొనసాగుతున్న చెరువుల పూడికతీత, వరద కాలువల నిర్మాణం



అర్వపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ ఉపేందర్

అర్వపల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వేసవి సమీపిస్తుండటంతో కూలీలు పెద్ద సంఖ్యలో పనులకు వెళ్తున్నారు. వ్యవసాయ పనులు ప్రస్తుతం పెద్దగా లేకపోవడంతో కూలీలు, రైతులు ఉపాధి పనులవైపు మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో చెరువులు, కుంటల పూడిక తీత, వరద కాలువల తవ్వకాల పనులు జరుగుతున్నాయి. వేసవి వస్తే ఈ పనులు మరింతగా పెరగనున్నాయి. జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీల్లో పనులు జరుగుతున్నాయి.

వెయ్యి మందికి పైగానే కూలీలు..

జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు వెయ్యి మందికి పైగానే కూలీలు పనులకు వెళ్తున్నారు. మండలంలోని కాసర్లపహాడ్, పర్సాయపల్లి, రామన్నగూడెం గ్రామాల్లో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేర కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ. 272 చొప్పున కూలి లభిస్తోందని పలువురు కూలీలు అంటున్నారు. పని ప్రదేశాల్లో పలుగు, పార పనిముట్లు సమకూర్చాలని, ఇతర వసతులు కల్పించాలని వారు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

కొలతలు లేకుండా కూలి చెల్లించాలి



ఉపాధి పనులకు వెళ్లే కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ. 272 చెల్లించాలి. భూమి గట్టిగా ఉండటంతో కొలతల ప్రకారం పనులను చేయలేకపోతున్నాం. అలాగే కూలీలకు పలుగు, పారలు అందించాలి. పని ప్రదేశాల్లో సరైన వసతులు కల్పించాలి.

– బింగి శ్రీకాంత్, అర్వపల్లి

పనులు జరుగుతున్నాయి



జాజిరెడ్డిగూడెం మండలంలో ఉపాధిహామీ పథకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండల వ్యాప్తంగా ప్రతిరోజు వెయ్యి మందికి పైగానే కూలీలు పనులకు వెళ్తున్నారు. చెరువుల పూడికతీత, వరద కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నాం. పనులు కావాలంటే కూలీలు దరఖాస్తు చేసుకోవాలి.

– చిలుక ఉపేందర్, ఏపీఓ

ఉచిత వైద్యశిబిరం అభినందనీయం



వైద్య పరీక్షలు చేస్తున్న జిల్లా వైద్యాధికారి

సూర్యాపేట : సువెన్ ట్రస్టు ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల్లోని తండాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో సువెన్ ట్రస్టు ఆధ్వర్యంలో జనతా ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తండాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ బాషామియా, డాక్టర్ చంద్రశేఖర్, సువెన్ జనరల్ మేనేజర్ ప్రొడక్షన్ ఎంవీ రమణ, జీఎం మెయింటెనెన్స్ జగపతి రాయుడు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి.సుధాకర్, ఈహెచ్‌ఎస్ మేనేజర్ పీవీ.రమణ, ఏజీఎం అడ్మినిస్ట్రేషన్ సీహెచ్.వెంకట్‌రెడ్డి, పీఆర్‌ఓ సైదులు, డిప్యూటీ మేనేజర్ డీవీఎస్ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



భానుపురి : కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భానుపురి : ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకొని అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దండ శ్యామ్‌సుందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవనంలో ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు తమ హెల్త్ కార్డు ద్వారా పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెడివిజన్ ఆస్పత్రి వైద్యులు రెహానా, సంతోష్, వాసు, ఆర్గనైజర్ ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

భానుపురి : ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎస్సార్ సెంటర్ పద్మశాలీ భవనంలో ఈ నెల 27న జరగబోయే మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లేటి లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య మాదిగ, టౌన్ అధ్యక్షుడు కనుకు ప్రశాంత్, రాజేష్, పాల్వాయి భరత్, గోపి, చిరంజీవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవం

నడిగూడెం : వల్లాపురం రెవెన్యూ గ్రామపరిధిలో గల శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయం వద్ద జీవధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాలను సోమవారం నుంచి నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలు సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేశారు. 26న ఆలయానికి, యాగశాలకు మంగళతోరణం కట్టుట, గోపూజ, గణపతి పూజ, 27న సుప్రభాతసేవ, ఆవాహిత దేవతాపూజ, వేదపారాయణం, జలాధివాసం, పంచగవ్య, 28న యంత్ర ప్రతిష్ఠ, జీవధ్వజ ప్రతిష్ఠ, పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదానం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



తలంబ్రాలు తెస్తున్న ఉత్సవ నిర్వాహకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు నర్సింహస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆలయం నుంచి కల్యాణ వేదికపైకి తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. అర్చకులు కల్యాణతంతు కార్యక్రమాన్ని కనులపండువగా జరిపారు. ఈ సందర్భంగా కోలాట ప్రదర్శనలు, బోనాల ఊరేగింపు కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కల్యాణోత్సవాన్ని తిలకించడానికి తెల్లవారుజాము వరకు భక్తులు వేచి ఉన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, సామ అభిషేక్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, ధర్మకర్తలు లక్ష్మాజీ, సోమయ్య, రేణుక, దిర్శనపు కృష్ణమూర్తి, నిర్వాహకులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఆందోళన



ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు, ఆశా కార్యకర్తలు

సూర్యాపేట క్రైం: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గోపాల్‌రెడ్డి నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆశా కార్యకర్త కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆశా కార్యకర్తలు, మృతురాలి బంధువులు ఆదివారం సూర్యాపేట జనరల్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశా కార్యకర్తలు మాట్లాడారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను అరెస్టు చేసి న్యాయం చేయాలని కోరారు. ఆందోళన కారణంగా రోడ్డుపై రాకపోకలు భారీగా స్తంభించాయి. పోలీసులు అక్కడకు చేరుకొని ఆందోళనను విరమింపజేసే ప్రయత్నం చేసినా వారు అలాగే రోడ్డుపై బైఠాయించారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఆగిపోవడంతో జిల్లా కేంద్రానికి వచ్చే వాహనచోదకులు ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నూతనకల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



మద్దిరాల : గోరెంట్లలో..

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ఇస్తాళాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో 1986–87వ సంవత్సరంలో 7 తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాగి అప్పారావు, సీహెచ్ రామనాథం, జి.సుధాకర్‌రెడ్డి, జి.పుల్లయ్య, కె.సత్తిరెడ్డి, పూర్వ విద్యార్థులు పుప్పాల వీరన్న, తూడి వెంకటేశ్వర్లు, అర్జునపల్లి వెంకటేశ్వర్‌రావు, ఇరుగు ముత్తయ్య, పుప్పాల వెంకన్న, కృష్ణమాచారి, నాగేశ్వర్‌రావు, ఎండీ హుస్సేన్, తోట వెంకటనారాయణ, తోట వెంకన్న, బి.వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, తోట జనార్దన్, దాసరి శ్రీనివాస్, ఉపేంద్ర, రాధిక, అండమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 1978–79లో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. చాలా కాలం తరువాత కలిసిన స్నేహితులను ఆప్యాయంగా పలకరించుకొని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోని గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్.సంజీవరావు, అబ్దుల్ ఘనీ, బాణాల రాంరెడ్డి, కొలగాని పర్వతాలు, భీమిడి యుద్ధంరెడ్డి, కొమ్ము వెంకటేశ్వర్లు, సుదర్శన్, గోపాల్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల ప్రభుత్వ పాఠశాలలో 2006–07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకొని ఆనందంగా గడిపారు. వారికి విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చిలుక శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాబురావు, వీరారెడ్డి, వెంకటయ్య, శ్రీహరి, శ్రీనివాస్, జ్ఞానేశ్వరి, విద్యార్థులు కోటి, యాకన్న, బయ్య లింగన్న, ముత్తినేని రాము, రాణి, ఝాన్సీ, అనిత, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : ఇస్తాళాపురం పాఠశాలలో..

అగ్నివీర్‌కు వ్యతిరేకంగా ‘మిస్డ్ కాల్’ ఉద్యమం



వర్ధమానుకోటలో అగ్నివీర్‌కు వ్యతిరేకంగా మిస్డ్ కాల్స్ ఇస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నాగారం : సైనిక నియామకాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకాన్ని దేశ యువత వ్యతిరేకించాలని కోరుతూ ఆదివారం వర్ధమానుకోట గ్రామంలో మిస్డ్ కాల్ ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యలమకంటి సోమన్న మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అగ్నివీర్ పేరుతో ఎంతో మంది యువకుల జీవితాలు నాశనం చేస్తోందన్నారు. అగ్నివీర్ నియామకాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పిలుపు మేరకు గ్రామాల్లో మిస్డ్ కాల్ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ యారాల ఇంద్రసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కలి నరేష్, బుర్ర నరేష్, గంట మహేందర్, ఉయ్యాల కర్ణాకర్, గంట నవీన్, హరీష్, శ్రీకాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే కంపెనీ లక్ష్యం



దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అర్వపల్లి : పేదలకు సేవచేయడమే రామ్‌కో కంపెనీ లక్ష్యమని రామ్‌కో సిమెంట్ కంపెనీ ఉత్తర తెలంగాణ హెడ్ శర్వానంద్ అన్నారు. కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం అర్వపల్లిలో భవన నిర్మాణ కార్మికులకు సాయమందించారు. అలాగే శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయానికి సుమారు రూ. 2లక్షల విలువ చేసే ఎల్‌ఈడీ లైట్లను బహూకరించారు. ఈ సందర్భంగా దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు కంపెనీ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ టెక్నికల్ అధికారి గోపాలకృష్ణ, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, సైదులు, మహరాజు, డీలర్ రామ్మూర్తి, ఎల్లేష్, సంతోష్, ధర్మకర్తలు కృష్ణమూర్తి, సోమయ్య పాల్గొన్నారు.

మండల వనరుల కేంద్రానికి నిధులేవి..

- ఎమ్మార్సీ కార్యాలయ నిర్వహణకు అందని నిధులు
- పెన్‌పహాడ్‌లో శిథిలావస్థకు చేరుతున్న భవనం
- సమావేశాల ఏర్పాటుకూ ఇబ్బందులు



మండల వనరుల కార్యాలయం

పెన్‌పహాడ్ : మండల వనరుల కేంద్రం నిర్వహణకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ఏ మాత్రం సరిపోవడం లేదు. నిధుల కొరత కారణంగా పాఠశాల కాంప్లెక్స్, గెజిటెడ్ ఉపాధ్యాయుల సమావేశాల నిర్వహణ ఇబ్బందిగా మారుతోంది. ప్రభుత్వం ఎమ్మార్సీ కార్యాలయ నిర్వహణ కోసం ఏటా రూ. లక్ష అందజేసేది. అధికారులు ఈ నిధులను అధికారిక కార్యకలాపాల నిర్వహణకు వినియోగించేవారు. అంతే కాకుండా భవన నిర్వహణకు కూడా ఈ నిధులనే వాడేవారు. అప్పటికే నిధులు సరిపోయేవి కావు. దీంతో నిధులు పెంచాలని భావిస్తున్న తరుణంలో గత ప్రభుత్వం ఏడాది కింద ఉన్న నిధుల్లోనే కోత విధించింది. రూ.లక్షను రూ. 40వేలకు తగ్గించింది. చివరకు వాటిని కూడా అందజేయడం నిలిపింది. దీంతో నిర్వాహకులు ఎమ్మార్సీ భవన నిర్వహణను గాలికొదిలేశారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుతోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండాపోయింది.

నిధులు రావాల్సి ఉంది




ప్రభుత్వం నుంచి ఎమ్మార్సీకి నిధులు రావాల్సి ఉంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తేనే పాఠశాల కాంప్లెక్స్, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించేందుకు అవకాశం ఉంది.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

నైతిక విలువలు పాటించాలి

కోదాడఅర్బన్ : వర్తక, వాణిజ్య రంగంలో నైతిక విలువలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలరమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో ఆ సంఘం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. వర్తక వాణిజ్య రంగాలలో కోదాడకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని వారు ఆకాంక్షించారు. వర్తక సంఘం అధ్యక్షుడిగా మేళ్లచెరువు కిషోర్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు పూర్ణచందర్ రావు, కోశాధికారిగా కొత్త శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బండారు వెంకటేశ్వర్లు, చల్లా విజయ్‌శేఖర్, కందిబండ శ్రీనివాసరావు, చిన్న బ్రహ్మం, వంగవీటి శేఖర్, సురేందర్‌కుమార్, జాయింట్ కార్యదర్శులుగా చీదేళ్ల సురేష్, సత్యనారాయణ, దుర్గారావు, రాధాకృష్ణ, సంతోష్, ఉపకోశాధికారిగా వెంకన్న ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, చైర్‌పర్సన్ ప్రమీలను సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పైడిమర్రి సత్యబాబు, పారా సీతయ్య, యాదా రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎం.ముత్యాలు, రాయపూడి వెంకటనారాయణ, గాదంశెట్టి శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, కొత్త వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వర్తక సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారంలో మాట్లాడుతున్న కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

రాష్ట్ర మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో మార్చి 10న జరిగే బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ అర్వపల్లిలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభకు మంత్రి సీతక్క, మహాసభ రాష్ట్ర కన్వీనర్ ఎర్ర జాన్సన్‌మాదిగ హాజరవుతారని చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, మహాసభ రాష్ట్ర నాయకులు బత్తుల వెంకన్న, నారబోయిన వెంకట్‌యాదవ్, బుడిగ మల్లేష్‌యాదవ్, మాండ్ర మల్లయ్యయాదవ్, మాతంగి ప్రవీణ్‌మాదిగ, మర్రి ప్రవీణ్, పాలడుగు సైదులు, బందెల మహేష్, నర్సయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



వట్టిఖమ్మంపహాడ్‌లో మురుగు కాలువ పనులను ప్రారంభిస్తున్న ధరావత్ వీరన్న నాయక్

చివ్వెంల : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో భాగంగా వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న మురుగు కాలువ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, యల్కపల్లి వెంకన్న, గోగుల శ్రీనివాస్, గోగుల ఈదయ్య, వీరబోయిన సైదులు, వీరబోయిన మహేష్, మట్టపల్లి సైదులు, సువర్ణ, శ్రీను, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

మునగాల : బరాఖత్‌గూడెం శివారులో గల స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన కోలాట పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.25వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.18వేలు, చతుర్థ బహుమతి రూ.15వేలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలె సామియేలు, ఎంపీటీసీ గడ్డం ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

చిలుకూరు : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్లోబల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఉపేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.